కేపీహెచ్‌బీ కాలనీ : సీతారామచంద్రస్వాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నరసింహ యాదవ్

కేపీహెచ్‌బీ కాలనీ : సీతారామచంద్రస్వాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నరసింహ యాదవ్

కేపీహెచ్‌బీ కాలనీ : శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నరసింహ యాదవ్ తదితరులు

కల్యాణం.. కమనీయం

- అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం
- పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, అధికారులు, ప్రజలు

కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో శ్రీసీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని పలు దేవాలయాల వద్ద ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రజాప్రతినిధులు, భక్తులు, ప్రజలు పాల్గొని శ్రీసీతారాముల కల్యాణాన్ని జరిపించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ జరిగిన వేడుకలను తిలకించేందుకు ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో మండపాల వద్దకు తరలివచ్చారు. అనంతరం ఆయా మండపాల వద్ద భక్తులకు అన్నదానాలు, బెల్లం పానకాలు పంపిణీ చేశారు. - కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి జోన్ బృందం, నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 6

దుండిగల్ : ప్రగతినగర్‌లోని పట్టాభి రామాంజనేయ ఆలయంలో కల్యాణ వేడుకల్లో శ్రీసీతారాములకు పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి



కేపీహెచ్‌బీ కాలనీ: కూకట్‌పల్లిలో వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, భక్తులు

దుండిగల్ : బౌరంపేటలోని భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయ ప్రాంగణంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రజలు



శేరిలింగంపల్లి: నల్లగండ్ల అపర్ణ గ్రాండేలో శ్రీసీతారాముల కల్యాణమహోత్సవంలో పాల్గొన్న స్థానికులు

శేరిలింగంపల్లి: రామలక్ష్మణుల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు



కేపీహెచ్‌బీ కాలనీ: బాలాజీనగర్‌లో శ్రీరామనవమి వేడుకల్లో మాజీ కార్పొరేటర్ బాబురావు, భక్తులు

బాలానగర్ : నాగార్జుననగర్ హనుమాన్ దేవాలయం వద్ద సంప్రదాయబద్ధంగా సీతారామచంద్ర స్వామి కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

బాలానగర్ : ఫతేనగర్ రామాలయం వద్ద..

కేపీహెచ్‌బీ కాలనీ : సీతారాముల కల్యాణ వేడుకల్లో..

బాలానగర్ : శ్రీసీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ నరసింహ యాదవ్



బాలానగర్ : శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి దంపతులు

కేపీహెచ్‌బీ కాలనీ : వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు దంపతులు

కొండాపూర్ : శ్రీరామ చరితను ప్రదర్శిస్తున్న కళాకారులు



మూసాపేట: కల్యాణంలో పాల్గొన్న మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ తదితరులు



అల్లాపూర్ : అల్లాపూర్ డివిజన్ పరిధిలోని దేవాలయాల్లో..

మియాపూర్: వివేకానందనగర్ డివిజన్లో వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తదితరులు

12న విరాట్ శోభాయాత్ర..

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 6: కేపీహెచ్బీ కాలనీ రామసేన ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 12న విరాట్ శోభాయాత్రను నిర్వహించనున్నట్లు కేపీహెచ్‌బీ కాలనీ అధ్యక్షుడు ఎస్.ప్రీతంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విరాట్ శోభాయాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. కేపీహెచ్‌బీ కాలనీ మూడో పేజ్‌లోని రమ్య గ్రౌండ్ వద్ద సాయంత్రం 5.30గంటలకు విరాట్ శోభాయాత్ర ప్రారంభమవుతుందని, హిందూ బంధువులందరూ శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ, కోటేశ్వరరావు, పవన్‌కుమార్ వర్మ, కొల్ల శంకర్, తుల్జా గణేశ్, వంశీ, రాజారెడ్డి, వెంకట్,సాయితేజ,ఆకుల రాములు, ప్రకాశ్, ప్రేమ్ ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 6:వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్నీ ఏర్పాటు చేయడం అభినందనీయమని కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ పేజ్ రమ్య గ్రౌండ్ వద్ద.. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో వడదెబ్బ నుంచి కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ తరచుగా నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన కార్మిక సంఘం నేతలు, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

కేపీహెచ్బీ కాలనీలో చలివేంద్రం ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు

పాదచారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

మజ్జిగను పాదచారులకు మజ్జిగను అందజేస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్

మాదాపూర్, ఏప్రిల్ 6: హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందానగర్‌లోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం పాదచారులకు మజ్జిగను అందజేశారు. వేసవి కాలంలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 10 ఏండ్లుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ సమాజ్ సభ్యులు సునీల్, రాజేశ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం

బాలానగర్, ఏప్రిల్ 6 : ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం డ్రైవర్ యూనియన్ అసోసియేషన్‌లో సభ్యులైన మురళి అనారోగ్యంతో మృతి చెందాలని తెలుసుకొని అసోసియేషన్ సభ్యులు రూ.16వేలతో కలిసి ఆయన రూ.10వేల ఆర్థిక సాయాన్ని మురళి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న వారికి తోచినంతలో సాయం చేయడంలో ఉన్న సంతోషం మరే దాంట్లోనూ లభించదని తెలిపారు. కార్యక్రమంలో మల్లేవ్ యాదవ్, ప్రశాంత్, రాజేశ్, నవీన్, రితేశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

సరోజాదేవి(ఫైల్)

దుండిగల్, ఏప్రిల్ 6: గృహిణి అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం... గాజులరామారం(సర్కిల్)డివిజన్ పరిధిలోని కైసర్‌నగర్‌లో నివాసముంటున్న ధర్మేంద్ర రాజ్బర, సరోజా దేవి(32)దంపతులు. ధర్మేంద్ర రాజ్బర ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా.. సరోజాదేవి గృహిణి. కాగా, రోజు మాదిరిగానే శనివారం ఉదయం ఉద్యోగానికి వెళ్లిన ధర్మేంద్ర రాజ్బర సాయంత్రం ఇంటికి రాగా భార్య కనిపించలేదు. ఆందోళనకు గురైన ఆయన భార్య ఆచూకీ కోసం స్నేహితులు, బంధువుల ఇండ్లలోను ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.